# ఒకనాటి పెళ్లి

రైలు కుదుపు శరీరానికి ఒకవిధమైన, సుఖవంతమైన కదలిక కనిపిస్తూ వుంది. ఆ పెట్టెలో మాట్లాడే రకరకాల మనుష్యుల మాటలుగాని, రైలు యింజను చేసే రణగొణధ్వనిగాని, అప్పర్ బర్తులో పండుకున్న నా నిద్రకు ఆటంకం కలిగించలేదు. రైలుబండి ఒకమాదిరిగా వూగుతూ పరుగెత్తుతూవుంటే, నేను కాళ్లు చాచుకొని పండుకుంటే, ప్రక్కలనుంచి చల్లగాలి వీస్తుంటే, యేదో హాయిగా, మగతగా కన్ను మూసేను. అలా యెంతసేపు నిద్రపోయేనో తెలీదు.

"అలా చూస్తారేం? ఆ పెట్టె అందుకొని అక్కడ కాళీస్థలంలో పెట్టండి" అన్న స్త్రీ కంఠం ఖంగున మ్రోగి నా నిద్రకు భంగం కలుగజేసింది. బరువుగానున్న కనురెప్పలు తెరవాలని ప్రయత్నం చేసేను. సాధ్యం కాలేదు.

"అయ్యో! పెట్టె అందుకుని వూరు కుంటారేమండి ? బుట్టకూడ అందుకొని ఆ పెట్టెమీద పెట్టండి" మళ్ళీ రింగుమంది ఆ స్త్రీ కంఠం.

కనురెప్పలమీద నీళ్ళు చల్లినట్లయింది. కొద్దికొద్దిగా కండ్లు తేలికపడ్డాయి. శరీరమంతా బరువుగా, యేదో మత్తుగా వుంది. హోరున వర్షం కురుస్తూవుంటే, భోరున గాలి వీస్తుంటే, గాలికి కూడని యింట్లో, వెచ్చని పరుపుమీద, వున్నికంబళి కప్పుకొని పండుకున్నంత హాయిగా ఆనందంగా వుంది.

"అయ్యో! ఖర్మమా! ప్రతీదీ చెప్పాలటండీ? ఆ పండ్లబుట్ట ప్రక్కకు నెట్టి, ఆ పెట్టెమీద మిగతా ఖాళీలో కూర్చోండి. నేను, పాప, యిద్దరూ కూర్చుంటాం. యిక్కడ ఖాళీఅవగానే యిక్కడ కూర్చుందురుగాని" మంచి రాగస్థాయిలోనున్న అయ్యారుకంఠంలా పలికిందా కలకంఠి! యెవ్వరీ రమణీలలామ? యేమి ఆ వాక్చాతుర్యం? ఎవ్వరా మాగభర్త? రెప్పలు తెరవకపోయినా చూడాలనే కోరిక నెమ్మదిగా మొలకెత్తి, క్రమంగా, బలంగా కనురెప్పలు విప్పేవరకూ వూరుకోలేదు.

అవిడను, ఆయనను ఒక్కసారి దర్శనం చేసుకున్నాను.

రైలు వేగంగా ముందుకు పరుగెడుతూంటే, నా ఆలోచనలు కిటికీల్లోనుంచి కనుపించే మిట్టపల్లాల్లాగ, చెట్టుపుట్టల్లాగ, వెనక్కి పరుగెత్తడం మొదలెట్టేయి. యింతా అంతా వెనక్కి కాదు. పదిసంవత్సరాలు వెనక్కి. నేను 4 వ ఫారం, మా అన్న స్కూలుఫైనలు చదివే ఆరోజులకి, నేను హాఫ్ఫేంట్లు, పొట్టిచొక్కాలు తొడిగే ఆరోజుల్లోకి, నన్ను అమాంతంగా లాక్కుపోయేయి. అంతటితో వూరుకుంటేనా? మా అన్న స్నేహితుడు శశిరావు వివాహానికి, బంధువర్గంకూటంలోనికి, మేళతాళాల్లోనికి లాక్కుపోయేయి.

శ్రీ కావూరి నరసింహశెట్టి

"అలా వీల్లేదండి. నా స్నేహితులకు ముందుగా 4 దస్తాల పేకలు, 6 సెంటుబుడ్లు, 4 స్నో సీసాలు, 2 దువ్వెనలు, 8 సబ్బులు, 5 తువ్వాళ్ళు, 8 అద్దాలు, 12 సిగరెట్ పెట్టెలు, పంపించండి తొందరగా" అంటున్నాడు పెండ్లికొడుకు.

"అదేమిటినాయనా! యీ పల్లెటూరిలో యివన్నీ యెక్కడ దొరుకుతాయి" అంటుందో ముసలికంఠం భీతితో.

"దొరక్కపోతే వెంటనే యెవరికైనా ప్రక్కవూనుకు సైకిలుమీద పంపించండి. స్నేహితుల్లో నాకు తలవంపులు రావడానికి వీలులేదు. పల్లెటూరట - పల్లెటూరు! అలాంటివాళ్ళు పల్లెటూరి సంబంధానికే పోలేకపోయేరూ టౌనువాళ్లసంగతులు తెలుసుకోకుండా, టౌనుపిల్లవాడికి అందులోనూ స్కూలుఫైనలు చదివేవాడికి పిల్లనివ్వడానికెందుకు పూనుకోవాలి?"

"యింత చిన్నదానికి అంతలేసి మాటలెందుకునాయనా? తెప్పిస్తా నన్నానుగా"

"అనడంతో సరిపోదండి మామగారూ. పనులు జరిగితేనే మాట దక్కుతుంది. మీరు వృధాగా టైము పాడుచేయకండి. స్నేహితులు వచ్చే టైమయింది" వృద్ధమూర్తి జాలిగా, సన్నగా జారిపోయేడు.

రైలుబండి సాగిపోతోంది రణగొణధ్వనితో.

* * *

"యింత బైతు లనుకోలేదు వీళ్ళని" అన్నాడు పెండ్లికొడుకు.

"వూరుకోరా తమ్ముడూ. అయిందేదో అయిపోయింది"

"అదికాదేఅక్కా! యింత మడ్డమ్ము(?)గాలయితేమాత్రం బెల్లం కాఫీ యిస్తారా? అయ్యో. నా స్నేహితుల్లో నా గౌరవమంతా చంపేసేరు అక్కయ్యా! యింత పాడుసంబంధం చూచేరేం బావ. పోనీ ఆ స్నేహితులమట్టుకైనా పంచదార కాఫీ యివ్వనక్కరలే?"

"అబ్బ! వూరుకోరా. నీవూ నీ స్నేహితులూ కలసి చేసినపనికి వాళ్లంతా సిగ్గుపడుతూనే వున్నారు. యింకెందుకులే వూరుకో."

"వూరుకోక యేంచేస్తాను? పోనీ ఆ పెండ్లికూతురైనా చెప్పొద్దూ"

"దాని మొహం. దానికిమాత్రం యేంతెలుసురా?"


## కుష్ఠు ★ బొల్లి

శగ్గెరా మేహామచ్చలు, సెగ, సవాయి వ్యాధులకు, గ్యారంటి చికిత్స, క్యాటలాగు ఉచితం. జి. వి. రెడ్డి అండ్ కో., (రిజిష్టర్డు) "భాస్కరాశ్రమము" గోపాలపురం, తూ. గోదావరి.

## అబలసుధ

స్త్రీల కుసుమ వ్యాధులు. అకాల బహిష్టు, ఋతుబద్ధము, ఋతుశూల, ఒడలునొప్పులు, తలనొప్పి, గుండెదడ. కాళ్ల లాగుట, మనస్థిమితము లేకపోవుట, నిద్రపట్టకుండుట, నడుమునొప్పులు, బలహీనత, మలబద్ధము, హిస్టీరియా మొ॥ హరించును.

సీసా రు. 3/- వి. పి. రు 1/-

ఇండియన్ మెడిసన్ హౌస్,

లక్ష్మీ టాకీసు రోడ్డు - విజయవాడ-2

"అయ్యో! డాక్టరు గారూ! పావలా కాసు మింగేశా నండి."

"అరె! ఎప్పుడుమింగావు?"

"నాలుగు రోజు లైందడి."

"మరి యిన్ని రోజులు ఏం చేస్తున్నావు?"

"నాదగ్గిర యింకా ఏదో కొంతడబ్బు వుంటే, అదే వాడు కొంటూ గడిపానండి."

—శ్రీ ములుకుట్ల చలమయ్యశాస్త్రి
(కాకినాడ)

"కాఫీలో పంచదార వెయ్యాలని తెలియకపోతే రేపు పట్నంలో నాతో కాపురం వెలగబెట్టినట్లే."

"క్రమంగా అదే నేర్చుకుంటుంది లేరా"

"నేర్చుకుంటుందంటే యెవరు నేర్పుతారే అక్కా, నేను ఆఫీసుకు వెళ్ళడం మాని దానికి వంట నేర్పుతూ కూర్చుంటానా?"

"అబ్బో! చాలావరకూ పోయేవురా. యింకా నీ స్కూలు ఫైనలు పరీక్షా ఫలితాలు తెలియనే లేదు. అప్పుడే ఆఫీసుకు పోయేవరకూ వచ్చింది"

"వుద్యోగంచేయక వూరికే వుంటానా?"

"అప్పటికి నీ పెళ్లాం అన్నీ నేర్చుకుంటుందిలే"

"యేమో! అదీ వట్టి మడ్డుమృగంలా కనిపిస్తూ వుంది."

"తప్పురా! యెవరైనా వింటే బాగుండదు"

"యెలాగైనా దానికి తరిఫీదునిచ్చి పట్నవాసం పిల్లలా తయారు చేయాలి."

* * *

"యేం నాయనా! నోటికి వచ్చినట్లల్లా మాట్లాడి, చేతికివచ్చినట్లల్లా చేయడమేనా? మీ పెద్దభావమరది గ్లాసులతో కాఫీ తెచ్చి యిస్తే, నీవు, నీ స్నేహితులు గ్లాసులు దూరంగా విసిరేసేరట"

"యింకా నయం మామగారూ. నా స్నేహితులు మంచివాళ్ళు గనుక అలా చేసేరు. మరొకళ్ళయితే ముఖంమీద కొడుదురు"

"తప్పురా తమ్ముడూ. పెద్దవాళ్ళతో అలా మాట్లాడవచ్చునా"

"ముఖంమీద కొట్టడానికి వాడేం తప్పుపని చేసేడు బాబూ"

"యింకా అడగడానికి వచ్చేరా? టౌనులో చదువుకునే కుర్రాళ్ళకి బెల్లం కాఫీ యిస్తారటండీ"

"అదా నాయనా తప్పు? యెంత తప్పు చేసేడు! యీ పెండ్లిలో యెంతమంది నీ పెంకితనం గురించి చెప్పుకుంటున్నారో విన్నావా బాబూ"

"చెప్పుకోనివ్వండి పల్లెటూరి బైతులెన్ని చెప్పుకున్నా నాకు భయంలేదు."

"ఒరే శశీ! పెద్దవాళ్ళనే భయంలేకుండా మాట్లాడుతున్నావు. మామగారూ! వాడికింకా చిన్నతనం. నేను మందలిస్తాను. మీరు వెళ్ళండి" ముసలిరూపం సణుక్కుంటూ సాగిపోయింది.

కిలకిలా నవ్వులు వినిపిస్తూవుంటే పెండ్లిపందిట్లో నేమో ననుకున్నాను. కాదు రైలుపెట్టెలో, మళ్ళీ నిజపరిస్థితుల్లోనికి వచ్చేను. ఒకవేళ నేను పొరబడ్డానేమో ననుకుని మళ్ళీ చూచేను. సందేహంలేదు. పదిసంవత్సరాల క్రిందట పెండ్లిపందిట్లో అంత హంగామా చేసిన ఆ శశిరావే మళ్ళీ యిన్నాళ్ళకు, యీ రైలుపెట్టెలో సతీసమేతంగా కనుపించేడు. ఆమె అతని భార్యయే. అదిగో పెండ్లినాడు నేనూ మా అన్నయ్య చూచి నవ్వుకున్న ఆమె గడ్డం క్రింద చిన్నకాయ. ఆ దంపతుల సంభాషణయే ఆ పెట్టెలోని వారల నవ్వులకు కారణమయ్యింది. కాని పెండ్లిపందిట్లో నవ్వులు కాదు. "అలా తూలిపోతున్నారేమిటి?" ఆనాటి పెండ్లికూతురు యీనాటి బిడ్డతల్లి సుశీల కంఠం నవ్వులమధ్య కంచుగంటలా మ్రోగింది.

"చోటు చాలడంలేదు." నెమ్మదిగా గొణిగేడు శశిరావు.

"బాగానే వుంది పట్నవాసం తెలివి. ఆ బుట్టతీసి బల్లక్రిందకు నెట్టి, పెట్టెమీద సరిగా కూర్చోండి"

ఆనాడు పులిలా అందర్నీ హడలెత్తించిన ఆనాటి శశిరావు యీనాటికి పిల్లిలా మెదలకుండా చెప్పింది మాత్రమే చేయగలుగుతున్నాడంటే-భార్యామణి అధికారంలో, యీ పదిసంవత్సరాలలోనూ అతని వ్యక్తిత్వం యింత దిగజారిపోయినందుకు నే నెంతో జాలిపడ్డాను. ఆరంభంలో శూరత్వం చూపే వీరనాయకుల గాథలన్నీ కడకు యిలాగే కళాహీనంగా, నిస్సారంగా, నిరుత్సాహంగా నిర్గమిస్తాయేమో!

"వద్దు వద్దుర బాబోయ్ - పెళ్లొద్దుర బాబోయ్" అంటూ 'పల్లెటూరిపిల్ల' సినీమాలో లప్పాం, టప్పాం గాళ్ళు పాడిన పాట పాడుతూ యిద్దరు బిచ్చగాళ్ళు రైలు పెట్టెలో ప్రవేశించేరు.

మాటలాగిపోయేయి; నవ్వు లణగిపోయేయి. బిచ్చగాళ్ళు పాడుతున్నారు. రైలు పరుగిడుతూనే వుంది.

"ఒద్దుర బాబోయ్ - పెళ్ళొద్దుర నాయనోయ్" అని ఒకడంటే—

"సొగసు లెన్నో జరిగిపోయె, సగం ప్రేమ సాగిపోయె ఒద్దంటే యిప్పుడెలాగోయ్ - ఓయ్ గురువా?" అంటున్నాడు రెండోవాడు.

పెట్టెలోనివాళ్ళంతా ఘక్కున నవ్వుతున్నారు. వాళ్ళతోబాటు శశిరావు, సుశీల కూడ నవ్వుతున్నారు. యెవ్వ రెందుకు నవ్వుతున్నారో తెలీదు మరి. ★


సిద్ధముగ నున్నది.
డాన్ క్విక్ సెట్
(DON QUIXOTE)

మూలం:
సెరివాన్టెజ్
అనువాదం:
విశ్వాత్ముల నరసింహమూర్తి
తపాల ఖర్చు ప్రత్యేకం.
వెల రెండురూపాయలు
ఆంధ్ర గ్రంథమాల
మద్రాసు 1.